**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.14-05-2018.**

# విజయవాడ కమీషరేట్ పరిధిలో డ్రంక్ & డ్రైవ్ తనిఖీలు

## *223 డ్రంక్ & డ్రైవ్ కేసులు నమోదు*

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా ఐ.పి.ఎస్ గారి పర్యవేక్షణలో విజయవాడ నగరంలోని వివిధ కూడళ్ళ నందు ట్రాఫిక్ పోలీసు అధికారులు మరియు సిబ్బంది డ్రంక్ & డ్రైవ్‌ను నిర్వహిస్తున్న విషయం విధితమే. మద్యం సేవించి మరియు నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడుపు వారిపై కఠిన చర్యలు తీసుకొని రోడ్లను ప్రమాద రహిత మరియు సురక్షిత ప్రయాణానికి అనువుగా మార్చడానికి ప్రయత్నిస్తున్నాము.

ఈ నేపథ్యంలో ది.13.05.2018న రాత్రి 9.30 నుండి 11.30 గంటల వరకు ట్రాఫిక్ మరియు లా & ఆర్డర్ పోలీసులు సంయుక్తంగా కలసి 1. ఘాట్‌రోడ్, 2. వై.వి.రావు ఎస్టేట్స్, 3. వారధి, 4. పోలీస్ కంట్రోల్ రూమ్ 5. గ్లాక్సో సెంటర్ 6. ఫుడ్ జంక్షన్, 7. బుడమేరు, 8. పడవలరేవు, 9. రామవరప్పాడు రింగ్, 10. బెంజ్‌సర్కిల్, మరియు 11. యనమలకుదురు శివాలయం రోడ్డులో డ్రంక్ & డ్రైవ్‌ను తనఖీలు నిర్వహించడం జరిగింది.

ఈ క్రమంలో మద్యం సేవించి వాహనాలను నడుపుతున్న వాహన చోదకులను ఆపి 223 కేసులు నమోదు చేయడంతో పాటు 169-మోటారు సైకిళ్ళను, 18-ఆటోలను, 33-కార్లను, 3-లారీలు మొత్తం-223 వాహనాలను సీజ్ చేయడం జరిగినది. ఇందులో భాగంగా మద్యం సేవించి వాహనాలను నడుతున్నందున వాహనాలను సీజ్‌చేసి, వాహనాలను నడుపుతున్న వారిపైన మరియు వాహన యజమానిపై మోటారు వాహనాల చట్టప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా మళ్ళీ మళ్ళీ మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేయు నిమిత్తం ఆర్.టి.ఏ శాఖ అధికారులకు సిఫారస్సు చేయడం జరుగుతుంది. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిని వారికి మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాతో పాటు జైలు శిక్ష విధించడం జరుగుతోంది. కావున మద్యం సేవించి వాహనాలను నడపడం వలన తమ భద్రతకే కాకుండా ఇతరుల భద్రతకు హాని కలిగిస్తారు. దాని వలన వారి జీవనోపాధి కోల్పోయిన వారు అవుతారు. దీనిని దృష్టిలో ఉంచుకుని వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలను నడుపరాదు.

ఈ మధ్య కాలంలో మద్యం మత్తులో కొంత మంది ఆటో డ్రైవర్లు ఆటోలు నడుపుతున్నట్లు పోలీసు శాఖ దృష్టికి వచ్చింది. ప్రయాణీకుల భద్రతను ఆటోడ్రైవర్లు భాధ్యతగా భావించి, ప్రయాణీకులను వారివారి గమ్యస్థానాలకు క్షేమంగా చేరవేయాలి. ఈ నేపథ్యంలో ఆటోలపై కూడా ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేస్తున్నాము.

**2018 జనవరి నుండి ఇప్పటి వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మొత్తం-2066 నమోదు కాగా వారినుండి రూ.29,53,000 జరిమానా విదించగా, వీటిలో 120 కేసులలో కోర్టుద్వారా శిక్షల విదించడం జరిగింది.**

ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ ట్రాఫిక్ డి.సి.పి శ్రీ టి.రామప్రసాదరావు గారు, ట్రాఫిక్ ఏ.డి.సి.పి. శ్రీ నాగరాజు గారు, ట్రాఫిక్-1 ఏ.సి.పి శ్రీ మురళీకృష్ణ గారు, ట్రాఫిక్-2 ఏ.సి.పి శ్రీ డి.శ్రావణ్ కుమార్ గారు, ట్రాఫిక్-3 ఏ.సి.పి శ్రీ రమేష్ గారు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

-- xx --